క్లుప్తంగా

దరఖాస్తుల స్వీకరణ

జడ్చర్ల టౌన్: మండలంలోని మాచారం వద్ద ఉన్న నాగర్‌కర్నూలు గిరిజన బాలుర డిగ్రీ, పీజీ కళాశాలలో ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ నిరీక్షణ్‌రావు బుధవారం తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన విద్యార్థులు ఒరిజినల్ ధ్రువపత్రాలతో నేరుగా కళాశాలకు వచ్చి ప్రవేశం పొందాలని కోరారు. అదేవిధంగా డిగ్రీలో మిగిలిపోయిన సీట్లను భర్తీ చేస్తున్నామని నేరుగా ప్రవేశం పొందవచ్చన్నారు.

గ్రీవెన్స్‌డేను వినియోగించుకోవాలి

నవాబుపేట/రాజాపూర్: విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రాజాపూర్‌లో గ్రీవెన్స్‌డే కార్యక్రమం శుక్రవారం నిర్వహించనున్నట్లు ఏడీ థావుర్యానాయక్ తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ వినియోగదారులు కరెంటు సమస్యలపై ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వినతులు అందజేయవచ్చన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రేపు మండలస్థాయి కబడ్డీ పోటీలు

మహమ్మదాబాద్: నంచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండలస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు రమేష్ తెలిపారు. అదేవిధంగా 11న మహమ్మదాబాద్ పాఠశాలలో వాలీబాల్ పోటీలు ఉంటాయన్నారు. ప్రతిభ కనబర్చిన వారిని జిల్లాస్థాయికి ఎంపిక చేయనున్నట్లు వివరించారు. విద్యార్థులు బోనఫైడ్‌తో హాజరుకావాలని సూచించారు. వివరాలకు 9440160104, 9160707200 నంబర్లను సంప్రదించాలన్నారు.

నేడు భారత్ జోడో సమ్మేళన్

స్టేషన్ మహబూబ్‌నగర్: రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడోయాత్రకు గురువారంతో ఏడాది పూర్తయిన సందర్భంగా జిల్లా కేంద్రంలో పాదయాత్ర, భారత్‌జోడో సమ్మేళన్ నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు జి.మధుసూదన్‌రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు, ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్‌రెడ్డి హాజరవుతారని వివరించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

టార్పాలిన్ల పంపిణీ

దేవరకద్ర: మండల కేంద్రంలోని అంబేడ్కర్‌నగర్‌లోని పలువురికి వర్షం నీరు కురవకుండ ఇళ్లపై తాత్కాలికంగా కప్పడం కోసం ఎంపీపీ రమాదేవి బుధవారం టార్పాలిన్ కవర్లను అందజేశారు. మండల పరిషత్ కార్యాలయం నిర్వహించిన కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్ ఆంజనేయులు, రవి, శేఖర్, తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎంకు కృతజ్ఞతలు

బాలానగర్: తండాలకు బీటీ రోడ్డు సౌకర్యాలు కల్పించడంపై సీఎం కేసీఆర్‌కు గిరిజన కార్పొరేషన్ చైర్మన్ వాల్యానాయక్ కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం ప్రగతి భవన్‌లో ఆయనను కలిశారు. అదేవిధంగా మంత్రి సత్యవతిరాథోడ్‌ను కలిశారు.

బాల్యవివాహాలతో అనర్థాలు

మహమ్మదాబాద్: బాల్యవివాహాలతో ఎన్నో అనర్థాలు చోటు చేసుకుంటాయని కళాజాతా కోఆర్డినేటర్ జగదీష్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని ఏటీఆర్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్మార్ట్ ఫోన్లు, టీవీలను అవసరం మేరకే వినియోగించాలని, సైబర్‌నేరగాళ్ల వలలో పడరాదని సూచించారు. ఈ సందర్భంగా ఆటా పాటల ద్వారా పలు విషయాలను విద్యార్థులకు వివరించారు.



గుడిబండలో..



పెద్దరాజమూర్‌లో..

మత్తడి దుంకుతున్న చెరువులు



మత్తడి దుంకుతున్న చిన్నవార్వాల్ మైల్వార్ చెరువు



సాలార్‌నగర్ సమీపంలో పారుతున్న నీరు



మోతిఘనపూర్ చెరువుకు పూజలు ..

గండేడ్: రెండు రోజులుగా కురిసిన వర్షాలతో మండల పరిధిలోని పలు గ్రామాల్లో చెరువులు, వాగులు మత్తడి దుంకుతున్నాయి. దాదాపు నెల రోజుల తర్వాత కురిసిన వర్షాలతో పంటలకు జీవం పోసినట్లైంది. మండల పరిధిలోని సాలార్‌నగర్ ప్రాజెక్టు మరోమారు అలుగు పారింది. గతం కంటే ఎక్కువ మొత్తంలో వరదనీరు పొంగి పొర్లింది. గండేడ్ ద్యావల్ చెరువు మంగళవారం రాత్రి మత్తడి దుంకింది. రెడ్డిపల్లి మల్లయ్య చెరువు బుధవారం సాయంత్రం అలుగు పారింది. చిన్నవార్వాల్ మైల్వార్ చెరువు సైతం అలుగు పారుతోంది. వెన్నాచేడ్ పెద్ద చెరువు బుధవారం అలుగు పారేందుకు సిద్ధంగా ఉంది. అదేవిధంగా అన్ని చెక్‌డ్యాంలు పూర్తిస్థాయిలో నిండి పారుతున్నాయి. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బాలానగర్: మోతిఘనపూర్ పెద్ద చెరువు నిండటంతో బుధవారం సర్పంచ్ మాలతి ఆధ్వర్యంలో గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులు యాదిరెడ్డి, షంషోద్దీన్, బాల్‌రాంరెడ్డి, రమేష్, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఇప్పటూర్ గ్రామస్తులు



భూత్పూర్ ఉన్నత పాఠశాలలో..

భూత్పూర్: ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని మండలంలోని వివిధ పాఠశాలల్లో బుధవారం ఘనంగా సన్మానించారు. తాటిపర్తి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం. కె.వెంకటమ్మ, ఉపాధ్యాయుడు భగవంతులను సర్పంచ్ వెంకటయ్య, మద్దిగట్ల ప్రాథమికోన్నత పాఠశాలకు ఉపాధ్యాయుడు బాల్‌రాజ్ గౌడ్, పర్వీన్ బేగం తదితరులను నాయకులు మురళీధర్‌గౌడ్, ప్రేమ్‌కుమార్ సత్కరించారు.

నవాబుపేట: ఇప్పటూర్ జెడ్పీ పాఠశాలలో బుధవారం మండలానికి చెందిన ఆరుగురు ఉత్తమ ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, భానుప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, రవిశంకర్, మల్లికార్జున్, కృష్ణయ్యలను ఘనంగా సన్మానించారు. సర్పంచ్ అబ్దుల్లా, ఎంపీటీసీ నవనీత్, గౌసియాబేగం, లక్ష్మీబాయి, హెచ్‌ఎం కృష్ణయ్య, లింగం, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు



భూత్పూర్: మున్సిపాలిటీలోని అమిస్తాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం యూనాని వైద్యులు డా. జహీరోద్దీన్ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకుని కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

మహబూబ్‌నగర్ న్యూటౌన్: ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి రామ్మోహన్ డిమాండ్ చేశారు. నిరవధిక సమ్మెలో భాగంగా బుధవారం మోకాళ్లపై నిరసన వ్యక్తం చేశారు. యూనియన్ నాయకులు బాలకిష్టమ్మ, వెంకటేశ్, విజయ్, సంతోశ్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపం నిరసన కార్యక్రమం చేపట్టారు. పలువురు నాయకులు మాట్లాడారు. శ్రీనివాసులు, యాదగిరి, ఇంతియాజ్, వరలక్ష్మి, మమత పాల్గొన్నారు.

పాలమూరు: జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో పని చేస్తున్న కార్మికులను బేషరతుగా పర్మినెంట్ చేయాలని, శ్రమదోపిడి చేసే ఏజెన్సీ కంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేయాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సురేష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో బుధవారం ధర్నా చేపట్టారు. నరసింహ, మొగులయ్య, దేవానంద్ పాల్గొన్నారు.

ఆస్పత్రి కార్మికులకు పనిభారం తగ్గించాలి

జడ్చర్ల టౌన్: వంద పడకల ఏరియా ఆస్పత్రి సామర్థ్యానికి తగిన విధంగా శానిటేషన్ కార్మికుల సంఖ్యను పెంచాలని, ప్రస్తుతం ఉన్న వారికి పనిభారం తగ్గించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సురేష్ కోరారు. బుధవారం ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డా. సోమశేఖర్‌కు వినతిపత్రం సమర్పించారు. పనిభారంతో కార్మికులు అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. అదేవిధంగా మూడునెలలుగా వేతనాలు ఇవ్వటం లేదని కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యూనియన్ జిల్లా నాయకులు దేవానంద్, రామకృష్ణ, ఆస్పత్రి కార్మికులు మణెమ్మ, సుక్కమ్మ, శివలీల, అలివేల, చిట్టెమ్మ, చిన్న, నరసింహ్మ, వినయ్, నాగరాజు, శివలు పాల్గొన్నారు.



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

కార్యదర్శుల పనితీరుపై ఆరా



రాంచంద్రాపూర్‌లో విచారణ చేస్తున్న ఇన్‌చార్జ్ అదనపు కలెక్టర్ యాదయ్య

అడ్డాకుల: మూసాపేట, అడ్డాకుల మండలాల్లో పని చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పనితీరును బుధవారం జిల్లా అధికారులు పరిశీలించారు. ఇన్‌చార్జ్ అదనపు కలెక్టర్ యాదయ్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు రాంచంద్రాపూర్, సుంకరాంపల్లి, చిన్నమునుగల్‌ఛేడ్ గ్రామాల కార్యదర్శుల పనితీరుపై ఆరా తీశారు. రాంచంద్రాపూర్‌లో చేపట్టిన పనులను అధికారులు పరిశీలించి వివరాలను నమోదు చేసుకున్నారు. తర్వాత అడ్డాకుల ఎంపీడీఓ కార్యాలయంలో సదరు పంచాయతీలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. హరితహారం కింద చేపట్టాల్సిన పనులపై కార్యదర్శులతో సమీక్ష చేశారు. అదేవిధంగా మూసాపేట మండలంలోని నిజాలాపూర్, మహ్మదుస్సేన్‌పల్లి, స్ఫూర్తితండా కార్యదర్శుల పనితీరుపైనా విచారణ చేపట్టారు. కార్యక్రమంలో డీఎస్పీ రామారావు, అడ్డాకుల ఎంపీపీ నాగార్జున్‌రెడ్డి, ఎంపీడీఓ మంజుల, ఏపీఓ శ్రీదేవి, ఈసీ రమేష్ తదితరులు ఉన్నారు.

మిడ్జిల్: మున్ననూర్, మసిగొండ్లపల్లి, ఈదులబావి తండా, చౌటకుంట తండాలను బుధవారం జిల్లా ఇన్‌చార్జ్ అదనపు కలెక్టర్ యాదయ్య, డీపీఓ వెంకటేశ్వర్లు సందర్శించారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పనితీరుపై ఆరా తీశారు. గ్రామాలలో వన నర్సరీలను, పరిసరాల పరిశుభ్రత, తదితర అంశాలను పరిశీలించారు. ఎంపీడీఓ సాయిలక్ష్మి, ఎంపీఓ అనురాధ ఉన్నారు.

నేటి నుంచి ఉపవాస ప్రార్థన పండుగలు



స్టేషన్ మహబూబ్‌నగర్: రెమా వర్షిప్ సెంటర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో గురువారం నుంచి ఈనెల 9 వరకు ఉపవాస ప్రార్థన పండుగలు నిర్వహిస్తున్నట్లు పాస్టర్ బీఎస్.పరంజ్యోతి తెలిపారు. బుధవారం పండుగల ఏర్పాట్లను పరిశీలించారు. అంతర్జాతీయ ముఖ్య ప్రసంగీకులు పాల్గొంటారని వివరించారు. జిల్లాలోని విశ్వాసులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో పాస్టర్ వేదాంతి, సంఘ పెద్దలు దేవయ్య, లక్ష్మన్న, శ్యామ్, గోపాల్, ప్రసాద్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వారోత్సవాలు

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రంలో వాసవీ, వనితా క్లబ్ వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా బుధవారం పలువురు జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. గొల్లపల్లి లలితాంబికా తపోవనం గోశాలలో గోవులకు పూజలు చేశారు. వాసవీ క్లబ్ అధ్యక్షుడు చంద్రశేఖర్, కోశాధికారి రాంచంద్రయ్య, వనితా క్లబ్ కార్యదర్శి రాధిక, ఇంటర్నేషనల్ వాసవీ క్లబ్ ఈఈసీ శివప్రసాద్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.



గోసేవ చేస్తున్న సభ్యులు

స్వార్థ రాజకీయాలతో కేడర్‌ను చీల్చే కుట్ర



మాట్లాడుతున్న వీరబ్రహ్మచారి

పాలమూరు: పార్టీలో ఉంటూ స్వార్థ రాజకీయాల కోసం క్యాడర్‌ను చీల్చే ప్రయత్నం చేసినందుకే మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డిని బీజేపీ నుంచి బహిష్కరించామని పార్టీ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మచారి అన్నారు. పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీజేపీ ఆదరణతో 2012లో ఎమ్మెల్యేగా గెలిచి ప్రజల్లో పేరు పొందాడని, 2014 ఎన్నికల్లో పార్టీ టికెట్ ఇచ్చినా ఓడిపోయిన తర్వాత కాంగ్రెస్‌లో చేరినా కూడా 2018 ఎన్నికల్లో కాంగ్రెస్‌లో టికెట్ రాకపోవడం, ఇంటి పార్టీలో చేరి అక్కడ ఉండలేక బీజేపీలో చేరితే పార్టీ గౌరవించి రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి ఇచ్చిందన్నారు. ఆ స్థానాన్ని గౌరవిస్తూ ఒక్కరోజు కూడా పాలమూరు నియోజకవర్గ ప్రజల పక్షాన నిలబడి బీఆర్‌ఎస్ అవినీతి, అక్రమాలపై పోరాడ లేదని విమర్శించారు. తిన్నింటి వాసాలు లెక్క పెట్టే స్వార్థపరులను తెలంగాణ సమాజం క్షమించదన్నారు. కాంగ్రెస్‌లో చేరేవాళ్లు మొత్తం బీఆర్‌ఎస్ కోవర్టులేనని, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే బాల్క సుమన్ చెప్పిన మాటలు వాస్తవం అని చెప్పారు. తెలంగాణ ఉద్యమం పేరు చెప్పుకొని రాజకీయ వ్యాపారం మొదలుపెట్టారని విమర్శించారు. సమావేశంలో పాండురంగారెడ్డి, సురేందర్‌రెడ్డి, అంజయ్య, నారాయణయాదవ్ పాల్గొన్నారు.

జడ్చర్ల టౌన్: రాబోయే రోజుల్లో రాజకీయంగా అనూహ్య మార్పులు చోటు చేసుకుంటాయని బీజేపీ జడ్చర్ల అసెంబ్లీ ఇన్‌చార్జ్ మధుసూదన్ యాదవ్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఉపాధ్యాయ దినోత్సవం రోజున ఉపాధ్యాయులే తమ బాధ్యతలను మరిచి రాజకీయాలు మాట్లాడటం సరికాదన్నారు. పరిణామాలపై ఏం చేయాలనేది చర్చించి నిర్ణయం తీసుకుంటామని అవసరమైతే ఉన్నతాధికారులను కలుస్తామన్నారు. నాయకులు శ్రీనివాస్‌గౌడ్, రాజు, ప్రతాప్‌రెడ్డి, నాగరాజు, అనంతకిషన్ పాల్గొన్నారు.

బీసీ వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వాలి



స్టేషన్ మహబూబ్‌నగర్: బీసీ వర్గాలకు విద్య, రాజకీయ, ఆర్థికరంగాల్లో సమప్రాధాన్యం ఇవ్వాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ అన్నారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో బుధవారం జరిగిన కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సభ్యుడిగా అవకాశం కల్పించినందుకు ధన్యావాదాలు తెలిపారు. బీసీలకు పలు పథకాల పేర్లతో బీఆర్‌ఎస్ మోసాలకు పాల్పడిందని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వీటిపై విచారణ జరిపించాలని కోరారు. పలు విషయాలను కమిటీ దృష్టికి తీసుకువచ్చారు.

వేలం నిర్వహణపై వినతి

చిన్నచింతకుంట: కురుమూర్తి స్వామి జాతర ఉత్సవాలను పురస్కరించుకొని కొనసాగించే అన్ని వ్యాపారాలకు వేలం పాటలు నిర్వహించాలని బీజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నంబిరాజు, మండల అధ్యక్షుడు దశరథ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన వేలం పాటల వద్ద ఈఓ మదనేశ్వరెడ్డికి వినతిపత్రం అందజేశారు. గత సంవత్సరం కొంతమంది సిబ్బంది కొందరు వ్యాపారస్తులనుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేసుకున్నారని మండిపడ్డారు. ఉత్సవాల్లో ఎలాంటి అక్రమాలకు చోటు లేకుండా స్వామివారికి ఆదాయం సమకూర్చాలని కోరారు. నాయకులు నరేందర్, మధు, శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘన నివాళి

రాజాపూర్: ముదిరెడ్డిపల్లిలో దివంగత సర్పంచ్ బుచ్చారెడ్డి వర్ధంతి బుధవారం నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బచ్చిరెడ్డి, సర్పంచ్ పెంటయ్య, ఎంపీటీసి శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

వేపూర్‌లో పోషణమాసం

హన్వాడ: వేపూర్‌లో బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణమాసం నిర్వహించారు. సూపర్‌వైజర్ గీత పోషకాహారంపై అవగాహన కల్పించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన, గర్భిణులకు శ్రీమంతం నిర్వహించారు.

జడ్చర్ల: గంగాపూర్‌లో బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణమాసం నిర్వహించారు. సీడీపీఓ మెహరున్నీసా బేగం, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెద్ద ఆదిరాలలో బోనాలు



జడ్చర్ల: పెద్ద ఆదిరాలలో బుధవారం కోట మైసమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ క్రిష్టాబాయి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన

హన్వాడ: తిరుమలగిరి, మాదారం, యారోనిపల్లి గ్రామాల్లో బుధవారం సీపీఎం నాయకులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం ధరలను పెంచడాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి లక్ష్మయ్య, నాయకులు రాములు, రమణయ్య, గోపాల్, చిన్నయ్య, ర్యాకమయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలల్లో నల్లనయ్య సందడి



దోకూర్ సమీపంలోని పాఠశాలలో వేడుకలు

దేవరకద్ర రూరల్: శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను బుధవారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో నిర్వహించారు. చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషాధారణతో సందడి చేశారు.

భూత్పూర్: మున్సిపాలిటీలోని వివిధ ప్రైవేట్ పాఠశాలల్లో బుధవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

దేవరకద్ర: మండలకేంద్రంలో బుధవారం ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని చెన్నకేశవస్వామి ఆలయంలో అభిషేకాలు చేపట్టారు. అఖండ భజన ప్రారంభించారు. అర్ధరాత్రి శ్రీకృష్ణ డోలారోహణం నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. చిన్నారులు బాల కృష్ణుడు, గోపిక వేశాధారణలతో సందడి చేశారు.

స్టేషన్ మహబూబ్‌నగర్: త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞానవేదిక మహబూబ్‌నగర్‌శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పద్మావతీకాలనీలో బుధవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు ప్రతినిధి నాగ్యానాయక్ తెలిపారు.

మిడ్జిల్: మండల కేంద్రంలో బుధవారం రాత్రి కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీతారామాంజనేయ స్వామి ఆలయం వద్ద ఉట్లు కొట్టే వేడుక నిర్వహించారు. ఎంపీపీ సుదర్శన్, సర్పంచ్ రాధిక, ఎంపీటీసీ గౌస్, నాయకులు పాల్గొన్నారు.

అడ్డాకుల: మండలంలోని గుడిబండలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

జడ్చర్ల టౌన్: మండలంలోని స్వామినారాయణ గురుకుల్‌లో బుధవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



జిల్లాకేంద్రంలో చిన్నారి కృష్ణుడు



కౌకుంట్లలో..



భూత్పూర్‌లో..



నవాబుపేటలో..



జడ్చర్లలో..



మిడ్జిల్‌లో..



జిల్లాకేంద్రంలో..

దొంగతనంపై కేసు నమోదు

అడ్డాకుల: మూసాపేట మండలం కొమిరెడ్డిపల్లి గ్రామంలో ఓ ఇంట్లో జరిగిన దొంగతనంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కె.శ్రీనివాసులు తెలిపారు. గ్రామానికి చెందిన బి.రాఘవేందర్ ఈనెల 3న సాయంత్రం ఇంటికి తాళం వేసి మహబూబ్‌నగర్‌లో ఉన్న బంధువుల వద్దకు వెళ్లాడు. ఈ క్రమంలో అదే రోజు రాత్రి 11.30 గంటల సమయంలో తిరిగి వచ్చి చూడగా ఇంటికి వేసిన తాళం విరగొట్టి ఉన్నట్లు తెలిపారు. అనుమానం వచ్చి ఇంట్లో చూడగా రూ.20వేల నగదు చోరీకి గురైనట్లు గుర్తించాడు. బుధవారం ఠాణాలో ఫిర్యాదు చేయగా మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.